# చెరువులో డెడ్ బాడీ



మంచిర్యాల మే,21 ప్రజాపాలన ప్రతినిధి: మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రాముని చెరువులో ఒక వ్యక్తి మృతదేహం కలకలం రేపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం సాయంత్రం చెరువులో దుర్వాసన రావడంతో అటుగా వెళుతున్న కొందరు పరిశీలించారు. నగ్నంగా ఒక వ్యక్తి మృతదేహం కనబడడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. వారు వచ్చి మృతదేహాన్ని బయటకు తీశారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన జెండా ఆవిష్కరించిన కామ్రేడ్ తుమ్మల సత్తిరెడ్డి



ఇబ్రహింపట్నం మే తేది 21 ప్రజాపాలన ప్రతినిధి :కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య గారి వర్ధంతి ఉత్సవాల సందర్భంగా హయత్ నగర్ డివిజన్ సాహెబ్ నగర్ శాఖ పరిధిలో ల నూతనంగా నిర్మించిన సిపిఎం పార్టీ జెండాను ఏర్పాటు చేసి జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కామ్రేడ్ తుమ్మల సత్తిరెడ్డి జండా ఆవిష్కరణ చేయడం జరిగింది అదేవిధంగా జిల్లా కమిటీ సభ్యులు కీసర నర్సిరెడ్డి పాల్గొన్నారు ఎల్బీనగర్ జోన్ సీనియర్ సిపిఎం పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది ఇదేవిధంగా పార్టీ కార్యక్రమాలకు నాయకులంతా కదిలి వస్తే మళ్లీ ఎల్బీనగర్ కు సిపిఎం పార్టీలో పూర్వ వైభవం వస్తుంది కావున జిల్లా కార్యదర్శి చొరవ తీసుకొని మళ్లీ ఎల్బీనగర్ సిపిఎం పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి కృషి చేస్తారని చేయాలని కోరుకుంటూ ఎల్బీనగర్ సిపిఎం పార్టీ .

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి



జన్నారం, మే 21, ప్రజాపాలన: మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 32వ వర్ధంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఆదివారం మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోర్లకుంట ప్రభుదాస్ మాట్లాడుతూ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చిన్న వయసులోనే దేశ అత్యంత సర్వోన్నత పీఠాన్ని అధిరోహించిన నాయకుడు కొనియాడారు. రాజీవ్ గాంధీ పాలనను దేశ హైటెక్ యుగానికి నాందిగా భావిస్తారన్నారు. రాజీవ్ గాంధీ ఇందిరమ్మ మరణంతో తప్పనిసరి పరిస్థితుల్లో రాజకీయ రంగ ప్రవేశం చేసి చరిత్రలోనే లికించ దగ్గ విజయాలను ఆనాడు కాంగ్రెస్ పార్టీకి అందించారని అన్నారు. దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత రాజీవ్ గాంధీకి దక్కుతుందని అన్నారు. భారతదేశానికి చేసిన అభివృద్ధి పనులు, దేశ ప్రజలకు తెచ్చిన పథకాల గాను, మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీకి భారతరత్న అవార్డు లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ రీసెర్చ్ డిపార్ట్మెంట్ రాష్ట్ర కో ఆర్డినేటర్ వినోద్ నాయక్, మండల అధ్యక్షుడు బోర్లకుంట ప్రభుదాస్, ప్రధాన కార్యదర్శి ఫసీ ఉల్లా, రేండ్లగూడ ఎంపీటీసీ దాముక కరుణాకర్, సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి హేమంత్ చారి, పట్టణ అధ్యక్షుడు దుమల్ల రమేష్, బీసీ సెల్ అధ్యక్షుడు బీనవేని రాజన్న యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇందయ్య, సీనియర్ నాయకులు తాటికొండ శ్రీనివాస్, నర్సింగ్ రావు, వార్డు నెంబర్ గంగన్న యాదవ్, రేండ్లగూడ, బాధంపెల్లి గ్రామ అధ్యక్షులు అల్లం పెద్దయ్య, రమేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఇమ్రాన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పరిగూడ గ్రామ సభలో ప్రజలకు బ్రిడ్జి నిర్మాణాన్ని ఎమ్మెల్యే సహకారంతో త్వరలో పూర్తిచేశామని హామీ ఇచ్చిన సర్పంచ్ బూడిద రాంరెడ్డి



ఇబ్రహింపట్నం వే తేది 21 ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం మండలంలోని ఉప్పరిగూడ గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ బూడిద రామ్ రెడ్డి గారి ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది గత కొన్ని రోజులుగా కొనకట్ట దగ్గర అలుగుపై బ్రిడ్జి కావాలని ఉప్పరగూడ గ్రామస్తులు కోరగా దానికి వివరణ ఇచ్చుట గ్రామపంచాయతీ వద్ద గ్రామసభ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ 6 కోట్ల రూపాయలతో అలుగుపై బ్రిడ్జి ఏర్పాటుకు 2 కోట్ల 30 లక్షలతో ఉప్పరిగూడ నుండి మంగళపల్లి వరకు బిటి రోడ్డు కొరకు అలాగే సాగర్ హైవే నుండి మన గ్రామానికి వచ్చే దారిలో 8 కోట్ల రూపాయలతో కొనకట్ట దగ్గర ఫ్లైఓవర్ గాని సర్కిల్ గాని వేయుటకు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి గారిచే ప్రపోజల్స్ తయారు చేసి ప్రభుత్వానికి పంపామని తెలియజేశారు. గ్రామాభివృద్ధికై పార్టీలకతీతంగా గ్రామాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు శక్తి వంచన లేకుండా పోరాడి బ్రిడ్జి ఏర్పాటు చేసే దిశగా చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలంతా తమ తమ అభిప్రాయాలు వెలిబుచ్చుతూ రేపు వచ్చే వర్షాకాలంలో అలుగు పారితే పోవడానికి ఇబ్బందిగా ఉంటుంది కాబట్టి తాత్కాలికంగా సీసీ రోడ్డు మంజూరు అయింది కాబట్టి దీనిని ఇప్పుడు వేసుకొని శాశ్వతంగా బ్రిడ్జి ఏర్పాటు చేయాలి దాని దిశగా సర్పంచ్ గారితో పాటు గ్రామ ప్రజలంతా నడుస్తామని తెలిపారు. మరియు గ్రామ ప్రజలందరూ గ్రామాభివృద్ధిపై సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సభకి వచ్చిన గ్రామ పెద్దలకు మహిళలకు యువకులకు గ్రామ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## రైతులు ధాన్యం అమ్మకంలో కలుగుతున్న ఇబ్బందులను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళిన జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల, మే 21 ( ప్రజాపాలన ప్రతినిధి ):జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం వ్యాప్తంగా పలు గ్రామాల్లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులతో ముఖా ముఖిగా మాట్లాడి రైతులు చెమటోడ్చి,ఎన్నో సవాళ్లను ఎదుర్కొని ధాన్యం అమ్మకం కోసం తీసుకువచ్చిన తర్వాత తాలు తప్ప పేరుతో కటింగ్, క్వింటాలుకు మూడు నుంచి ఐదు కిలోల అధిక తూకం,తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని, మొన్న అకాల వర్షాలకు వరద ధాటికి వడ్లు కొట్టుకపోయి నష్టపోయిన రైతులను యుద్ధ ప్రాతిపదికన ఆదుకోవాలని,తాలు తప్ప,తరుగు పేరుతో రైతులను మోసం చేస్తున్న రైస్ మిల్లర్ల మీద తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషా కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు మాజీ జెడ్పీటీసీ గజ్జెల స్వామి పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత పాటించాలి

**పట్లూరు సర్పంచ్ ఇందిర అశోక్**



వికారాబాద్ బ్యూరో 21 మె ప్రజాపాలన : ప్రతి వ్యక్తి పరిసరాల పరిశుభ్రత పాటించాలని పట్లూరు గ్రామ సర్పంచ్ ఇందిర అశోక్ గ్రామ ప్రజలకు సూచించారు. ఆదివారం మర్పల్లి మండల పరిధిలోని పట్లూరు గ్రామంలో గల్లి గల్లి తిరుగుతూ పరిసరాల పరిశుభ్రత పరిశుభ్రమైన నీటిని వినియోగించుకోవాలని గ్రామ సర్పంచ్ ఇందిర అశోక్ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పట్లూరు గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యం భావిస్తూ శుద్ధికరమైన నీటిని తాగాలని అవగాహన కల్పించామని స్పష్టం చేశారు. మన ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంటే ఏ విషపురుగు కూడా దరిచేరదని విశ్వాసం వ్యక్తం చేశారు. యజమాని తమ ఇంటి ముందు చెత్తాచెదారం వేయకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ప్రజా సంక్షేమమే టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని గుర్తు చేశారు సీఎం కేసీఆర్ ఐటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో ప్రతి వీధి పరిశుభ్రత పరిశుభ్రమైన నీటిని వాడాలని సూచించారని తెలిపారు. మన ఆరోగ్యం గురించి మనమే ఆలోచించుకోవాల్సిన ఆవశ్యకత ఉందని గుర్తు చేశారు. ఎవరో వచ్చి ఏదో చేస్తారని ఆశించకుండా ప్రతి కుటుంబం స్వతహాగా ఆలోచించాలని హితవుపరికారు. ఇంటింటికి తిరుగుతూ పరిశుభ్రత పాటించాలని స్వచ్ఛమైన నీటిని తాగాలని ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు.

## గంగారంలో ఆత్మీయ పరిచయ కార్యక్రమం

**16వ వార్డు కౌన్సిలర్ ఆలూరి రాజ్యలక్ష్మి రమణ**



వికారాబాద్ బ్యూరో 21 వేం ప్రజాపాలన : వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 16వ వార్డుకు సంబంధించిన గంగారం గ్రామంలో ఆత్మీయ పరిచయ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించామని 16వ వార్డు కౌన్సిలర్ ఆలూరి రాజ్యలక్ష్మి రమణ అన్నారు. ఆదివారం వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని 16వ వార్డులో బడిల విజయ్ కుమార్ నివాసం సమీపంలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించుటకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. ఈ సందర్భంగా 16వ వార్డు కౌన్సిలర్ ఆలూరి రాజ్యలక్ష్మి రమణ మాట్లాడుతూ వార్డులోని ప్రతి వీధిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సంబంధిత ఆవాసాల యజమానులకు సూచించామన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మన కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఆరోగ్యమే మహాభాగ్యంగా భావించి ప్రతి కుటుంబ యజమాని ఆరోగ్య నియమాలను పాటించాలని హితవు పలికారు. తమ ఇంటినే కాకుండా ఇంటి పరిసరాల నివాసాల యజమానులకు కూడా అవగాహన కల్పించి పరిశుభ్రతను పాటించాలని సూచించాలని పేర్కొన్నారు. రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే ఆనందును గెలిపించడానికి ప్రతి ఒక్కరం కలిసికట్టుగా ఐకమత్యంగా కృషి చేద్దామని సూచించారు. ఎమ్మెల్యే ఆనంద్ ప్రతి వార్డుకు తిరిగి వార్డులోని సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా కృషి చేస్తున్న విషయాన్ని మరవరాదని తెలిపారు. దళారీ వ్యవస్థను రద్దుచేసి నేరుగా ఎమ్మెల్యేని కలవడానికి అవకాశం కల్పించిన ఆనందం జీవితకాలం మర్చిపోరాదని హితవు పలికారు. వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ను మనము ఆప్యాయంగా ఆదరంగా గౌరవించినప్పుడే మనపై ఎమ్మెల్యే ఆనంద్ దయార్ద్ర హృదయాన్ని చూపుతాడని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ యాదవ్ బిఆర్ శేఖర్ ఆలూరి రమణ వి ఆర్ అంజిలయ్య కృష్ణ బడిల విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవానికి దండెం రాంరెడ్డి ఆహ్వానించారు



ఇబ్రహీంపట్నం మే తేది 21 ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం మండలం పోల్కంపల్లి ఆమ్లెడ్ జాజోనిబావి గ్రామంలో జూన్ 9 నుండి జూన్ 12 వరకు శ్రీశ్రీశ్రీ మల్లిఖార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవం జరగనున్న సందర్భంగా, ఈరోజు ఆలయ కమిటీ సభ్యులు ఇబ్రహీంపట్నం ముద్దుబిడ్డ, టీపీసీసీ కార్యదర్శి దండెం రాంరెడ్డి ని వారి నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి స్వామివారి కళ్యాణ మహోత్సవానికి హాజరు కావాలని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రాజేష్, కుమార్, కిరణ్, శ్రీనివాస్, జంగయ్య, ఐలయ్య, విఘ్నేష్, లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శీతల పరమేశ్వరి సాహిత (నాభిశీల) బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి మర్రి నిరంజన్ రెడ్డికి ఆహ్వానం



ఇబ్రహింపట్నం మే తేది 21 ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో జూన్ నెల 03/06/2023 శనివారం నుండి 05/06/ 2023 సోమవారం వరకు జరిగే కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి నీ ఆహ్వానించిన రంగాపూర్ గ్రామ బొడ్రాయి పండుగ ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, ఈ సందర్భంగా మర్రి నిరంజన్ రెడ్డి బొడ్రాయి విగ్రహ ప్రతిష్ట పండుగ కొరకు 25 వేల రూపాయలను ఉత్సవ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రంగాపూర్ గ్రామ సర్పంచ్ డబ్బికార్ మమత అజయ్ బాస్, కాళ్ళ పాండు, శ్రీనివాస్ రెడ్డి, చిలుకూరి జంగయ్య,ప్రదీప్ రెడ్డి, దిలీప్ రెడ్డి,శంకర్, బాల కృష్ణ, నాగేష్ గౌడ్, ఇటికల గోవర్ధన్ రెడ్డి, సికిందర్ గౌడ్, చిలుకూరి విజయ్ పాల్గొన్నారు.

## తుర్కయంజాల్ మున్సిపల్ నూతనంగా మొబైల్ షాప్ లో ప్రారంభించిన కౌన్సిలర్స్






ఇబ్రహింపట్నం మే తేది 21 ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహింపట్నం నియోజకవర్గం తుర్కయాంజల్ మున్సిపల్ పరిధిలో నూతన మొబైల్ షాపు ను స్థానిక 20వ కౌన్సిలర్ కుంట ఉదయ్ గోపాల్ రెడ్డి తో కలిసి ప్రారంభించిన తుర్కయాంజల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు .. కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ ఈ కార్యక్రమంలో నాయకులు గుడ్ల అర్జున్,మధునూరి కుమార్,మొబైల్ షాప్ యాజమాన్యం పాల్గొన్నారు.

## పెళ్లి వేడుకల్లో పాల్గొన్నఅంబేద్కర్ యువజన సంఘం, నియోజకవర్గ సభ్యులు



ప్రజాపాలన కొడంగల్ ప్రతినిధి మే 21:అంబేద్కర్ యువజన సంఘం, కొడంగల్ నియోజకవర్గం కమిటీ...అధ్వర్యంలో కోడంగల్ పట్టణంలో నూతన వధూవరులు రవి - లక్ష్మి మరియు బొంరాస్ పేట్ మండలంలోని నాజ్ ఖాన్ పల్లి గ్రామానికి చెందిన నూతన వధూవరులు శ్రీను - మంగమ్మ వివాహ వేడుకల్లో పాల్గొని బాబాసాహెబ్ అంబేద్కర్ గారి చిత్రపటంను బహుకరించి నూతన వధువరులకు శుభాకాంక్షలులి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సభ్యులుప్రధాన కార్యదర్శి కె ప్రవీణ్ కుమార్, శకనప్ప అడ్వకేట్, సాయిలు టీచర్, అన్నారం అధ్యక్షులు సాయిలు, ధర్మపూర్ అశోక్, మైలారం శ్రీను, సర్పంచ్ శకనప్ప, కాశీనాథ్ తదీతరులు మరియు పాల్గొన్నారు.

